క్లుప్తంగా

ఎమ్మెల్యే రవిశంకర్‌కు మైనార్టీ నాయకుల మద్దతు

చొప్పదండి: రానున్న ఎన్నికల్లో చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌కు మద్దతు ప్రకటిస్తున్నట్లు మైనార్టీల నాయకులు తెలిపారు. సోమవారం దసరా పండుగ సందర్భంగా ఎమ్మెల్యే రవిశంకర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేపట్టిన పథకాలకు ఆకర్షితులై మద్దతు ప్రకటిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో జెడ్పీ కో ఆప్షన్ సభ్యుడు షుక్రుద్దీన్, షఫిక్ రహమాన్ పాషా, అజారుద్దీన్, ఇస్మాయిల్, అజ్జు, రహీం, అబీద్, కాజా అలీ, కరీం, సాదిక్, తదితరులు పాల్గొన్నారు.

సన్మానం


ప్రభుదాస్‌ను సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

జమ్మికుంట: పట్టణ కాంగ్రెస్ ఎస్సీసెల్ అధ్యక్షుడిగా గొట్టె ప్రభుదాస్‌ను నియమించడంపై పట్టణ పార్టీ అధ్యక్షుడు కసుబోజుల వెంకన్న మంగళవారం హర్షం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందించి సన్మానించారు. ప్రభుదాస్ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కృషిచేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గ మైనార్టీ సెల్ చైర్మన్ సలీం పాషా, నాయకులు నాగేంద్ర, రాజ్‌కుమార్, జియాపుల్ అలీ, చిలువేరి రాజమౌళి, గుల్లి సమ్మయ్య, ప్రవీణ్, సురేశ్, పందిళ్ల శంకర్, దొడ్డ నవీన్, మురళి, లింగారావు, సమ్మయ్య, లక్ష్మయ్య, మహేందర్, మొగిలి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారం


మాట్లాడుతున్న మేడిపల్లి సత్యం

గంగాధర: బీఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీల టిక్కెట్ల కోసం ప్రయత్నించి గత్యంతరం లేని పరిస్థితిలో మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ బీజేపీ టిక్కెట్ తీసుకున్నది వాస్తవం కాదా అని చొప్పదండి కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి మేడిపల్లి సత్యం ఆరోపించారు. మండలకేంద్రంలోని మధురానగర్‌లో మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీఆర్‌ఎస్, బీజేపీ నాయకులతో కుమ్మక్కై సామాజిక మాధ్యమాల్లో అబద్ధపు ప్రచారం చేస్తున్నారన్నారు. అలాంటి వారికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారన్నారు. సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీంరెడ్డి మహేశ్వర్‌రెడ్డి, నాయకులు గడ్డం జీవన్‌రెడ్డి, ఎనుగుల కనకయ్య, మహేశ్, శంకరయ్య, తిరుపతి, విజయ్, వెంకటేశ్, తదితరులు పలువురు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల ప్రచారం


గ్యారంటీ కార్డులు అందజేస్తున్న నాయకులు

శంకరపట్నం: మండలకేంద్రంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే చేపట్టే ఆరు గ్యారంటీ పథకాల గురించి ప్రజలకు వివరించారు.

దుర్గామాత నిమజ్జనం

సైదాపూర్: మండలకేంద్రంతో పాటు పలు గ్రామాల్లో దుర్గామాత నిమజ్జనం చేశారు. మంగళవారం ఆయా గ్రామాల్లో చెరువుల్లో విగ్రహాలను నిమజ్జనం చేశారు. అంతకుముందు మండపాల్లో గ్రామస్తులు, నిర్వాహకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం డప్పుచప్పుళ్లు, , మహిళల కోలాట నృత్యాల నడుమ శోభాయాత్రగా తరలివెళ్లి విగ్రహాలను చెరువుల్లో నిమజ్జనం చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

'ఈటల' సీఎం కావాలని పూజలు

వీణవంక: బీజేపీ నేత ఈటల రాజేందర్ మళ్లీ ఎమ్మెల్యేగా గెలిచి సీఎం కావాలని కోరుతూ మండలంలోని చల్లూరుకు చెందిన మాజీ ఏఎంసీ డైరెక్టర్ మతిన్ రాజస్థాన్ రాష్ట్రంలోని హజ్రత్ సయ్యద్ ఖాజా మొయినొద్దీన్ చిష్తి రహ్మతుల్లా అలై దర్గా వద్ద ప్రత్యేక పూ జలు చేశారు. కుటుంబ సమేతంగా పూ జలు చేశామని, ఈటల సీఎం కావాలని ఆకాంక్షించారు.


మానకొండూర్‌లో రావణాసుర దహనం


రామడుగు: వెదిరలో ఉత్సవాల్లో పాల్గొన్న గ్రామస్తులు


జమ్మికుంట: పోలీస్‌స్టేషన్‌లో ఆయుధ పూజలో పాల్గొన్న సీఐ రమేశ్

ఊరూరా దసరా వేడుకలు

దసరా ఉత్సవాలను హుజూరాబాద్, మానకొండూర్, చొప్పదండి నియోజకవర్గాల్లో సోమవారం ఘనంగా జరుపుకున్నారు. డప్పు చప్పుళ్ల మధ్య ఊరేగింపుగా వెళ్లి ఆయా గ్రామాల ప్రజలు జమ్మిచెట్టు వద్ద పూజలు చేశారు. అనంతరం జమ్మి ఆకులు తెంపి ఒకరికొకరు ఇచ్చుకొని దసరా శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలతోపాటు వాహన పూజలు నిర్వహించారు. విజయదశమి సందర్భంగా పోలీస్‌స్టేషన్లలో ఆయుధ పూజ నిర్వహించారు. పలు గ్రామాల్లో రావణ దహనం నిర్వహించారు. చొప్పదండి పట్టణంలోని క్రీడా మైదానంలో రాంలీలా నిర్వహించారు. అనంతరం సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

- సాక్షి నెట్‌వర్క్


జమ్మికుంట: కొత్తపల్లిలో శమీపూజలో పాల్గొన్న ప్రజలు


చొప్పదండిలో రావణాసుర దహనం


చొప్పదండి : సాంస్కృతిక ప్రదర్శనల్లో పాల్గొన్న విద్యార్థినులు


మానకొండూర్ : గట్టు దుద్దెనపల్లి ప్రసన్నాంజనేయ స్వామి ఆలయం వద్ద వాహన పూజ చేస్తున్న పూజారి


హుజూరాబాద్‌లో రావణ దహనం


తిమ్మాపూర్ : శమీ పూజలు చేస్తున్న కాలనీవాసులు


మానకొండూర్‌లో రథోత్సవం


చిగురుమామిడి : ఇందుర్తిలో శమీ పూజలో పాల్గొన్న గ్రామస్తులు


హుజూరాబాద్‌రూరల్ : చెల్పూర్‌లో గ్రామస్తుల పూజలు


తిమ్మాపూర్ : ఆయుధ పూజలో పాల్గొన్న ఎస్సై ప్రమోద్‌రెడ్డి


చొప్పదండి: సాయిబాబా ఆలయంలో శమీ పూజలు


శంకరపట్నం : కొత్తగట్టులో ఆయుధపూజకు బయలుదేరిన గ్రామస్తులు


గన్నేరువరం : మొత్కులపల్లెలో దసరా వేడుకల్లో గ్రామస్తులు

రైతులు, పేదల సంక్షేమానికి కృషి


కాంగ్రెస్‌లో చేరిన నాయకులు, మహిళలు

గన్నేరువరం: రాష్ట్రంలో అవినీతి పాలన నడుస్తోందని మానకొండూర్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మండలంలోని హన్మాజిపల్లె గ్రామంలో మంగళవారం రాత్రి ప్రచారం నిర్వహించారు. పలు పార్టీలకు చెందిన నాయకులు, గ్రామస్తులు కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలో డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణాలు ఎన్ని చేపట్టారన్నారు. కాంగ్రెస్ పేదలు, రైతుల సంక్షేమానికి కృషిచేస్తోందన్నారు. అధికారంలోకి వస్తే మహిళలకు రూ.500 గ్యాస్ సిలిండర్, ఉచితంగా ఆర్టీసీలో ప్రయాణం, రైతుకు రైతుబంధు కింద ఎకరానికి ఏడాదికి రూ.16 వేలు, కౌలు రైతులకు రూ.12 వేలు వంటి పథకాలను అమలు చేస్తామన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి, కళ్లెం మల్లారెడ్డి, చంద్రారెడ్డి, అమ్మిగళ్ల సాయి, రాజయ్య, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నియమావళి పాటించాలి


వాహనాన్ని తనిఖీ చేస్తున్న సీఐ రమేశ్

జమ్మికుంట: పట్టణంలోని మోత్కులగూడెం చౌరస్తా వద్ద పట్టణ సీఐ బార్పటి రమేశ్ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల నియామవళిని ప్రతిఒక్కరూ పాటించాలని, నగదు తరలింపుకు సంబంధించిన పత్రాలు వెంట ఉంచుకోవాలని సూచించారు. అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకుంటే తప్పవన్నారు. తనిఖీల్లో సిబ్బంది పాల్గొన్నారు.

బీజేపీతోనే రాష్ట్రాభివృద్ధి


బీజేపీలో చేరిన ముదిరాజ్ సంఘం యువకులు, నాయకులు

గన్నేరువరం: బీజేపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుందని ఆ పార్టీ మానకొండూర్ నియోజకవర్గ అభ్యర్థి ఆరెపల్లి మోహన్ అన్నారు. మండలంలోని గోపాల్‌పూర్, జంగపల్లి, మాదాపూర్, ఖాసీంపేట, చాకలివానిపల్లె, గన్నేరువరం గ్రామాల్లో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జంగపల్లికి చెందిన వందమంది ముదిరాజ్ సంఘం యువకులు, నాయకులు పార్టీలో చేరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రైతు రుణమాఫీ, దళితబంధు, డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్‌తో రాష్ట్రం సస్యశ్యామలమవుతుందన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు నగునూరి శంకర్, ఉపాధ్యక్షుడు బండి తిరుపతి, జాలి శ్రీనివాస్, మునిగంటి సత్తయ్య, కాంతాల శ్రీనివాస్ రెడ్డి, అటికం రామచంద్రం, మండల ప్రధాన కార్యదర్శులు గంగాధర తిరుపతి, తాళ్లపల్లి పర్శరాములు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కోతుల బారి నుంచి రక్షించండి



పట్టణంలో కోతుల బెడద రోజురోజుకూ పెరిగిపోతోంది. గుంపులు గుంపులుగా తిరుగుతూ ఇళ్లలోని ఆహార పదార్థాలను ఎత్తుకెళ్తున్నాయి. ఇళ్లపై ఉన్న సామన్లు పడేస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. కోతుల నివారణపై అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంతో పట్టణ ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.

- చొప్పదండి

ట్రాఫిక్ జాంతో తిప్పలు


రోడ్డుపై వాహనాల రద్దీ

చొప్పదండి: పట్టణంలో చేపట్టిన సెంట్రల్ లైటింగ్ పనులతో ట్రాఫిక్ తిప్పలు పెరిగాయి. రోడ్డు మధ్యలో డివైడర్ పనులు చేపట్టిన కాంట్రాక్టర్ ఇరువైపులా యాభై అడుగుల రోడ్డు విస్తరణ చేపట్టడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. దీంతో పండుగల వేళ ట్రాఫిక్ ఇబ్బందులు తప్పడం లేదు. రోడ్డు మధ్యలో స్తంభాలు తొలగించకుండానే డివైడర్ పనులు చేపట్టడంతో తరుచూ ట్రాఫిక్‌జాం అవుతోంది. అధికారులు దీనిపై దృష్టి సారించడం లేదు. రోడ్డు విస్తరణ చేపట్టకుండానే డివైడర్ పనులు చేపట్టడంపై పట్టణ ప్రజలు, వాహనదారుల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

చిగురుమామిడి: మండలకేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో 2001–2002లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని మంగళవారం నిర్వహించారు. ఒకరికొకరు ఆప్యాయంగా పలకరించుకొని అప్పటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు. అనంతరం సహపంక్తి భోజనాలు చేశారు. రోజంతా సందడిగా గడిపారు. కార్యక్రమంలో గురువులు సింగిరెడ్డి మోహన్‌రెడ్డి, పన్యాల భూపతిరెడ్డి, రవీందర్ రెడ్డి, పూర్వ విద్యార్థులు మండల రైతుబంధు సమితి అధ్యక్షుడు పెనుకుల తిరుపతి, ఎస్కే మహ్మద్‌బియాబాని, రమేశ్, పోలోజు రాజు, పన్యాల రాజశేఖర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, బెజ్జంకి అశోక్, శ్రీకాంత్‌రెడ్డి, ఎండీ అక్బర్, సతీశ్, జంగ శ్రీను, సురేశ్, కవ్వంపల్లి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

'నాలుగున్నరేళ్లలో పైసా అభివృద్ధి చేయలే'

కరీంనగర్: తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కోసం అలుపెరగని పోరాటం చేసిన సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌లపై బీజేపీ ఎంపీ బండి సంజయ్, ఎమ్మెల్యే రాజాసింగ్‌లు చేసిన అనుచిత వ్యాఖ్యలు తగవని మేయర్ వై.సునీల్‌రావు అన్నారు. మంగళవారం కరీంనగర్‌లోని తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎంపీ నాలుగున్నరేళ్లుగా నయా పైసా అభివృద్ధి చేయకుండా ప్రచార ఆర్భాటాలకే వెంపర్లాడారని ఆరోపించారు. తన పార్లమెంట్ పరిధిలో చేసిన పనులేమిటో చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన సీఎం కేసీఆర్‌పై సంస్కారం లేకుండా మాట్లాడటం సిగ్గుచేటన్నారు. ఎంపీ సంజయ్ ఓ జోకరని, తెలంగాణ ప్రజలూ అలాగే చూస్తున్నారని విమర్శించారు. బాధ్యతాయుతమైన పార్లమెంట్ సభ్యుడిగా, బీజేపీ జాతీయ నాయకుడిగా ఉన్న ఆయనకు చిత్తశుద్ధి ఉంటే కేంద్రం నుంచి నిధులు తీసుకురావాలని డిమాండ్ చేశారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీ గుణపాఠం తప్పదని హెచ్చరించారు.

బూత్ కమిటీల నియామకం

హుజూరాబాద్: పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ఆవరణలో మంగళవారం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షుడు సొల్లు బాబు ఆధ్వర్యంలో బూత్ కమిటీలను నియమించారు. సమావేశంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు